ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శుక్రవారం 29-05-2026 పేజీలు : 16

## కోమటి చెరువుకు నీటి ప్రవాహానికి అడ్డుకట్టలి

- రైతు అక్రమంగా మట్టి కట్ట వేయడంతో గ్రామస్తుల్లో ఆందోళన
- ఫిర్యాదులు చేసినా స్పందించని ఇరిగేషన్ అధికారులు..
- చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

11 పేజీలో...

# దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు ఎన్టీఆర్

### ఎన్.టి. రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### తెలుగుజాతి అన్నా అని పిలుచుకునే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషం

హైదరాబాద్, మే 28 (విజన్ ఆంధ్ర) : దేశ చరిత్ర నుంచి ఎవరు స్ఫూర్తి పొందాలన్నా ముగ్గురు జాతి రత్నాలను తలచుకోవాలి భారత రాజ్యాంగాన్ని రచించి పేదలకు ఓటు హక్కును కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను మొదటగా స్మరించుకోవాలి. భూ సంస్కరణలు తెచ్చి పేదలకు పంచి హక్కులు కల్పించిన ఇందిరా గాంధీ గారిని తలచుకోవాలి . నీతి, నిజాయితీ, ఉక్కు సంకల్పం కలిగిన నాయకుడు ఎన్టీఆర్ ను స్మరించుకోవాలి .మానవ మనుగడ ఉన్నంత కాలం ఈ ముగ్గురు జాతిరత్నాలను స్మరించుకోవాల్సిందే . కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏంటని కొందరు మాట్లాడుకుంటున్నారు.

కులాలు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా జాతి గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్ , ఇది కేవలం ఒక విగ్రహం మాత్రమే కాదు.. రాజకీయాలకు అతీతమైన స్ఫూర్తి . ఒక ముఖ్యమంత్రిగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం జీవిత కాలం గుర్తుండిపోయే జ్ఞాపకం తుమ్మల, మండవ, కడియం, మోత్కుపల్లి లాంటి ఎందరో నాయకులను తెలంగాణకు అందించిన ఘనత ఎన్టీఆర్ ది అని అన్నారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా గుర్తించి నాయకుడిని చేసింది ఎన్టీఆర్ నే వాళ్ళే కాదు ఆయన పేరు పెట్టుకున్న వాళ్ళు కూడా ఆయన విగ్రహాన్ని పెట్టడాన్ని విమర్శిస్తున్నారు . కొందరు నకిలీల మాటలను పట్టించుకోవల్సిన అవసరం లేదని, సన్నబియ్యం అందించే స్ఫూర్తి వెనక అన్నగారు అందించిన రూ.2 కిలో బియ్యం పథకం ఉందని



10 పేజీలో...

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం

12 పేజీలో...

## లోడింగ్ కార్మికులకు శాశ్వత హోదా కల్పించాలి

7 పేజీలో...

## బిల్డర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నెరట్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లయన్ డి. కోటేశ్వరావు బాధ్యతల స్వీకారం

సంధ్యా కన్వెన్షన్‌లో ఘనంగా కార్యక్రమం.. శుభాకాంక్షలు తెలిపిన అన్నెం కోటిరెడ్డి

11 పేజీలో...

## రైతులు పండించిన ప్రతీగింజను కొనుగోలు చేయాలి

**-- మాజీ ఎమ్మెల్యే రాజయ్య**

స్టేషన్ ఘన్‌పూర్, మే 28, (విజన్ ఆంధ్ర): రైతులు పండించిన ప్రతీగింజను కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిశీలించిన ఆయన ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, రవాణ, రాత్రిపూట విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు అరిగోస పడుతున్నారని పేర్కొన్నారు. గన్నీ బ్యాగుల

14 పేజీలో...



# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

అందోల్ మే 28(విజన్ ఆంధ్ర ప్రతినిధి) త్యాగం, సేవ, సహనం నేర్పించే మహోన్నత పండుగ బక్రీద్ పండుగ ను గురువారం ఆందోల్ నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ పండుగను తమ తమ గ్రామంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిత్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అందోల్ మే 28(విజన్ ఆంధ్ర ప్రతినిధి) త్యాగం, సేవ, సహనం నేర్పించే మహోన్నత పండుగ బక్రీద్ పండుగ ను గురువారం ఆందోల్ నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ పండుగను తమ తమ గ్రామంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకున్న ముస్లిం మైనార్టీలు సోదరులు ఘనంగా పండుగను నిర్వహించుకున్నారు.అనంతరం ఒకరినొకరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## తల్లాడలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

తల్లాడ మండలం మే 28 విజన్ ఆంధ్ర : ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను తల్లాడ మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తల్లాడ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ స్థానికులు వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మతసామరస్యానికి, స్నేహ సంబంధాలకు బక్రీద్ పండగ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ముస్లిం మత పెద్దలు షేక్. ఈసూబ్, అక్బర్, మస్తాన్, బాబు, గాలిబ్, సొందు, బాబా, లాల్ మియా, మెహరాజ్, డాక్టర్ సైదా, జి క్రియ , మున్నా, జానీ, అజీజ్, యాకూబ్ పాషా, ముజిద్ మౌళి సాబ్, చందు పాషా, ముస్తఫా, సలీం, అజీజ్, రఫీ, అలీ, నాగులు మీరా, అన్వర్, జాన్ పాషా, బారల్లి, బాజీ, నిజాముద్దీన్, మదర , దాదా, లాల్మియా, సమీర్ యాకూబ్ పాషా సుభాని, బడే మియా, జానీ,అబ్దుల్ రెహమాన్, చిన్నారులు పాల్గొన్నారు.లి

# రైతుల దోపిడీ చేసిన మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

## - మిల్లులను సీజ్ చేయాలని బీకేఎస్ డిమాండ్

అక్కన్నపేట మే 28 విజన్ ఆంధ్ర : హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. తరుగు పేరుతో క్వింటాకు ఐదు కిలోల వరకు కోత విధించడం, ఒక్కో ట్రాక్టర్‌కు ఐదు బస్తాల వరకు కటింగ్ చేయడం, ఏ గ్రేడ్ వడ్లను బి గ్రేడ్‌గా చూపించి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు.

రైతులను దోచుకుంటున్న మిల్లర్లపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుని సంబంధిత మిల్లులను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రైతుల పక్షమా లేక మిల్లర్ల పక్షమా అనేది స్పష్టం చేయాలని కోరారు.

రైతులకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే వెంటనే మిల్లర్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలని, గ్రామాల్లోని ఐకేపీ సెంటర్ల వద్ద జరిగిన అక్రమాలపై రెవెన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శుల ద్వారా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటి నుంచి



అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మిల్లర్ల వద్ద వే బ్రిడ్జిల ద్వారా తూకం వేసి ప్రతి ట్రాక్టర్ నుంచి రూ. 100 చొప్పున అదనపు వసూళ్లు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఏ గ్రేడ్ వడ్లను కూడా బి గ్రేడ్‌గా నమోదు చేసి రైతులకు నష్టం కలిగిస్తున్నారని, మిల్లర్ల దోపిడీపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటనలు జరుగుతుంటే వాటిని అరికట్టే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. రైతులకు జరిగిన అన్యాయంపై పూర్తి వివరాలు సేకరించి మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రేపు మిల్లర్ల ముందు నష్టపోయిన రైతులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు కవ్వ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

# తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్

## - జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
## - ఐడీపీఎల్ చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

కుత్బుల్లాపూర్, మే 28 : (విజన్ ఆంధ్ర); తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తంగా చాటిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం ఐడీపీఎల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ మాట్లాడారు. తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా పాలనకు కొత్త దిశ చూపారని తెలిపారు. సినీ రంగంలో తన అసాధారణ నటనతో కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించుకున్న గొప్ప నటుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా



నిలిచిపోయారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జై రామ్, రంగారావు, కూన రాఘవేందర్ గౌడ్, మోటే శ్రీనివాస్ యాదవ్, గడ్డం రాజేందర్ రెడ్డి, రవి, దిలీప్, శంకరయ్య, రవీందర్ గుప్తా, మల్లం శీను, శంకర్ గౌడ్, తోకల శీను, శ్రీకాంత్, చోటు ఓంకార్, శివ, సురేందర్, క్రాంతి తదితరులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ వ్యాఖ్యలపై మండిపడ్డ జంగపల్లి ఐలయ్య

## విద్వంసకర రాజకీయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

అక్కన్నపేట, మే 28 (విజన్ ఆంధ్ర): బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇటీవల చేసిన వివాదాస్పద మరియు విద్వంసకర వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ శ్రేణులను, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన చేసిన పిలుపును అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎక్కడైనా నిరసనలు లేదా ధర్నాలు చేపడితే ప్రజల నుండి, ముఖ్యంగా రైతాంగం నుండి కనీస మద్దతు లభించడం లేదని ఎద్దేవా చేశారు. వీడియో ఆధారాలను ప్రస్తావిస్తూ భీమారం, కిష్టంపేట ప్రాంతాల్లో జరిగిన ధర్నాల్లో కేవలం నలుగురైదుగురు మాత్రమే రైతులు పాల్గొన్నారని, మిగిలిన వారంతా పార్టీ కార్యకర్తలేనని స్వయంగా బాల్క సుమనే అంగీకరించారని గుర్తుచేశారు.



ప్రజలు తమను నమ్మడం లేదనే నిరాశ, నిస్పృహలతోనే బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దాడుల సంస్కృతికి తెరలేపుతున్నారని ఆయన మండిపడ్డారు.

"సోషల్ మీడియా ప్రచారాలు, ప్రెస్ మీట్లతో ఏమీ కాదు.. మిలిటెంట్ యాక్షన్ కావాలి" అంటూ బాల్క సుమన్ కార్యకర్తలను రెచ్చగొట్టడం అత్యంత హేయమైన చర్య అని ఐలయ్య అన్నారు. మందమర్రిలో సింగరేణి జీఎం కార్యాలయాన్ని తగలబెట్టాలని, హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను కాల్చివేయాలని, రైల్ రోకోల ముసుగులో రైల్వే లైన్లను ధ్వంసం చేయాలని పిలుపునివ్వడం బాధ్యతాయుతమైన మాజీ ప్రజాప్రతినిధి లక్షణం కాదని దుయ్యబట్టారు.

"విధ్వంసాలు చేస్తే పైసలు అవే వస్తాయి, భయపడొద్దు అంటూ నేరపూరిత ఆలోచనలను కార్యకర్తల్లో నూరిపోస్తున్నారు. ఇది రాజకీయ పోరాటం కాదు.. ముమ్మాటికీ ఉగ్రవాద తరహా ఆలోచన" అని తీవ్రస్థాయిలో విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలు, రైతులు ప్రశాంతంగా ఉన్నారని.. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.

ప్రభుత్వ ఆస్తులను, ముఖ్యంగా తెలంగాణ సిరుల తల్లి అయిన సింగరేణిని లక్ష్యంగా చేసుకుని దాడులకు ప్లాన్ చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

తక్షణమే బాల్క సుమన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు, సింగరేణి కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జంగపల్లి ఐలయ్య డిమాండ్ చేశారు. శాంతిభద్రతలను అదుపు తప్పించేలా మాట్లాడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



శివంపేటలో ఘనంగా

# బక్రీద్ వేడుకలు

చౌటకూర్ మే 28 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని శివంపేట గ్రామంలో ఈరోజు బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. చిన్నారులు, యువకులు, పెద్దలు కొత్త దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. మత పెద్దలు శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం సమాజానికి ఎంతో అవసరమని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని బక్రీద్ పండుగను ఆనందంగా నిర్వహించారు.

# చలో హైదరాబాద్'ను విజయవంతం చేయండి.

## -31న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఉద్యమకారుల సదస్సు : గోపరాజు సాంబలక్ష్మి పిలుపు

భూపాలపల్లి జిల్లా మే 28 (విజన్ ఆంధ్ర ) ఈనెల 31వ తేదీ ఆదివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరగనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్షురాలు గోపరాజు సాంబలక్ష్మి పిలుపునిచ్చారు. కేకే కేశవరావు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీతో ప్రత్యేక సమావేశం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళా ఉద్యమకారిణుల పాత్ర కీలకం రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి మహిళా ఉద్యమ నాయకులు, నాయకురాళ్లు, ఉమ్మడి జిల్లా కమిటీలు, జిల్లా కమిటీలు, నియోజకవర్గ కమిటీలు, మండల బాధ్యులు, ముఖ్యంగా మహిళా ఉద్యమకారిణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆనాడు మహిళలందరూ భాగస్వామ్యం అయ్యారని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీల సాధన కోసం జరుగుతున్న నిరంతర పోరాటాలలో కూడా మహిళల పాత్ర గణనీయంగా ఉందని సాంబలక్ష్మి గుర్తు చేశారు.

# మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు నేరెళ్ళ శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం తీరని లోటు సుద్దాల దేవయ్య గాజుల మల్లేశం

మల్యాల, మే 28 (విజన్ ఆంధ్ర):మల్యాల మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం పట్ల పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం మల్యాల మండల బీజేపీ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శ్రవణ్ కుమార్ రెడ్డి సంతాప సభను నిర్వహించారు. ?ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సంతాప సభలో పాల్గొన్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మరియు మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ.. శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. సమాజ సేవలో, రాజకీయాలలో, వ్యక్తిగత జీవనంలో వారు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు. వారి మరణం కుటుంబానికే కాకుండా, బీజేపీ పార్టీకి కూడా తీరని లోటని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకసతప్త కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాప సభలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, సర్పంచులు సంకుర్తి తిరుపతి, గడ్డం నడిపి మల్లేశం, వకలభరణం మౌర్య, మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ గంగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు పొన్నగంటి గౌతమ్రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు అవుదుర్తి రమ, నాయకులు కటకం బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, గుండేటి గంగారం, రాచర్ల రమేష్, జనగాం రాములు, జవ్వాజి రాజకుమార్, నక్క ఆనందం, నీలం రవి, సంఘ శంకర్, షేర్ల పరుశురాం, గంగిశెట్టి రాజేశం, బండారి రాజు, జిల్లాల రమేష్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

# ఆరోగ్య భద్రతకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా

## అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, మే 28 (విజన్ ఆంధ్ర) :అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో ఉపయోగకరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఎల్ఓసీ పత్రాలను ఎమ్మెల్యే తరఫున అందజేశారు. సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన నూకారపు సూర్యనారాయణ తండ్రి ఎన్. రామినాయుడుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 1,50,000/- (ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మేరకు ఎల్ఓసీ పత్రాన్ని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అందజేశారు.



ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, నాయకులు బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, దుర్గారావు, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో సీఎం రిలీఫ్ ఫండ్ కీలక పాత్ర పోషిస్తోందని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది పెద్ద ఊరటనిస్తోందని నాయకులు పేర్కొన్నారు.

# తాండూరు లో ఘనంగా బక్రీద్ వేడుకలు

**--ఈద్గా లో సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**

**--వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.**

**--ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్, ఎమ్మెల్యే.**

తాండూరు, మే 28 (విజన్ ఆంధ్ర ): వికారాబాద్ జిల్లా తాండూరులో బక్రీద్ పండుగ ను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ఈద్గా మైదానం, చెంగేష్‌పూర్ రోడ్డు మార్గంలోని ప్రధాన ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ బక్రీద్ పండగ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు



కూడా చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మానవాళిని జాగృతపరచి, మనలోని త్యాగనిరతిని చాటిచెప్పే పవిత్రమైన ఈ బక్రీద్ వేడుకను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సమాజంలో సామరస్యాన్ని పెంపొందించాలని, శాంతిని నెలకొల్పాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసులు ఏర్పాటుచేసిన బందోబస్తు ను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా హాజరై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తంరావు, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, అప్పు(నయూం), ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజు, బీఆర్ఎస్ తాండూరు ఇంచార్జ్ పంజుగుల శ్రీశైల్ రెడ్డి, నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్..01, ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు.

ఫోటో రైట్ అప్..02, బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్, పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

లక్షెట్టిపేట, మే 28 : ( విజన్ ఆంధ్ర ) మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాలకు చెందిన మేడి దేవమ్మ (50 ) అనే మహిళ బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని ఎస్ఐ గోపతి సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలి భర్త మేడి బుచ్చయ్యకు గత రెండు సంవత్సరాల క్రితం పక్షవాతం రాగా తాను మంచానికి పరిమితమయ్యాడు. తనకు అన్ని సేవలు చేసిన ఆసుపత్రిలో చూపించి మందులు వాడిన నయం కాకపోవడంతో మృతురాలు మానసికంగా చాలా కృంగిపోతుండేది. తరచూ ఇంట్లో వాళ్లకు ఈ వయసులో ఇదేం బతుకు అంటూ చెప్పుకుంటూ బాధపడుతుంటే ఇంట్లో వాళ్ళు ఓదార్చేవాళ్ళు. బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి అన్నం తింటూ బాధపడుతూ కన్నీరు పెట్టుకుంటే కుటుంబ సభ్యులు ఓదార్చారు. తిన్న కాసేపటి తర్వాత ఇంటి వెనకాలకు వెళ్లి మనస్తాపంతో పురుగుల మందు తాగి ఇంట్లోకి వచ్చి కుటుంబ సభ్యులకి చెప్పగా కుటుంబ సభ్యులు లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి చనిపోయింది. మృతురాలికి, భర్త ఇద్దరు కొడుకులు ఒక కూతురు సంతానం ఉన్నారు. పెద్ద కుమారుడు మేడి సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ధాన్యం తరలింపులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

**--తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

**--అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు**



తాండూరు, మే 28 (విజన్ ఆంధ్ర), ధాన్యం తరలింపులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యాలాల్ పర్యటనలో భాగంగా గురువారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో మాట్లాడి ధాన్యం కొనుగోలుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జిల్లా అధికారులతో, మిల్లర్ లతో, ట్రాన్స్పోర్ట్ వారితో ఫోన్ లో మాట్లాడుతూ.. తాండూర్ నియోజకవర్గంలో స్టాక్ పాయింట్స్ పూర్తిగా ధాన్యంతో భర్తీ అవ్వడంతో ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతాల్లో స్టాక్ పాయింట్స్ గుర్తించడంతో తాండూర్ ప్రాంతంలో గల ధాన్యంను ఇతర స్టాక్ పాయింట్స్ కు తరలించే విధంగా పూర్తి ఏర్పాట్లు చేసి రైతులకు ఇబ్బందులు రాకుండా నాయకులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. దాన్ని తరలింపులో అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు.

# అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య



లక్షెట్టిపేట, మే 28 :(విజన్ ఆంధ్ర ): మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి అజయ్ ( 19 ) అనే యువకుడు కిడ్నీ సమస్యను భరించలేక అనారోగ్యంతో పంటకు కొట్టే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతూ బుధవారం రాత్రి చనిపోయాడని ఎస్ ఐ గోపతి సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు గత తొమ్మిది నెలల నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చూపించి మందులు వాడిన నయం కాలేదు. ఈనెల 26న కిడ్నీ నొప్పి రావడంతో ఆ నొప్పి భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పంటకు కొట్టే పురుగుల మందు తాగి తన బాబాయి అయిన లింగంపల్లి వెంకటేష్ కు విషయం చెప్పగా తాను మృతుని అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో నస్పూర్ గ్రామంలో ఉన్న మృతుని తల్లికి ఫోన్ చేసి చెప్పగా వాళ్ళందరూ కలిసి చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఇక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అయినా పరిస్థితి విషమంగా ఉండడంతో మంచిర్యాల నుండి కరీంనగర్ ఆస్పత్రికి అక్కడి నుండి హైదరాబాద్ యశోద ఆసుపత్రి తరలించగా అక్కడ వైద్యుడు పరీక్షించి బుధవారం రాత్రి చనిపోయినట్లు చెప్పారు. మృతునికి ఇంకా పెళ్లి కాలేదు మృతుని తండ్రి గత కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయాడు. మృతుడు అజయ్ తల్లి లింగంపల్లి సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కడెంలో వివో భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బొజ్జు

కడెం, మే 28, (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయలతో వివో బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ముందుగా టెంకాయ కొట్టి మహిళా సంఘాల సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తున్నాం అని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళల ప్రభుత్వం తమ కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. మరియు కడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు బొజ్జు పటేల్. కడెం నూతన అధ్యక్షులు బొడ్డు గంగన్న పార్టీనీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఖానాపూర్ ఏఎంసి చైర్మెన్ భూషణ్, కడెం మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

**.....పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి**

దోమ, మే 28 (విజన్ ఆంధ్ర): ఐనాపూర్ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో సుమారు 500 సంవత్సరాల క్రితం నిర్మించబడిన పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కె. రజిత భాస్కర్ గౌడ్ విజ్ఞప్తి మేరకు ఆలయ పునర్నిర్మాణ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు త్వరలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామంలో ఉన్న ఖాళీ స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. గ్రామానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మినీ ఫంక్షన్ హాల్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాంత కుమార్, గ్రామ సర్పంచ్ కె. రజిత భాస్కర్ గౌడ్ ఉప సర్పంచ్ నల్ల మానస సాయిలు , పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి. జఫ్ఫార్ ఎడిగి ఆశన్న గౌడ్ బహుజన ఉద్యమ కారుడు మాదిగ మల్లన్న , ఈడిగి వెంకటేష్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు,యువజన సంఘం సభ్యులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేటను ముంచెత్తుతున్న మురుగు

**- పది రోజులుగా మెయిన్ రోడ్డుపై డ్రైనేజీ ప్రవాహం**

**- ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?**

**ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం, మురుగునీళ్ల మధ్యే కూరగాయల మార్కెట్**

**- అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ ఆగ్రహం**

దుండిగల్, మే 28 (విజన్ ఆంధ్ర): దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బౌరంపేటలో డ్రైనేజీ సమస్యలు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. బౌరంపేట మెయిన్ రోడ్డులో మల్లన్న గుడి సమీపంలో గత పది రోజులుగా సుమారు అర కిలోమీటర్ మేర మురుగునీరు రోడ్లపై పారుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసన, దోమల బెడదతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేవలం పరిశీలనకే పరిమితమై, శాశ్వత పరిష్కారంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆరోపించారు. గత వారం వాట్సాప్ ద్వారా వీడియోలు పంపి, ఫోన్‌లో సమాచారం అందించగా అధికారులు వచ్చి చూసి వెళ్లిపోయారని, కానీ సమస్య మాత్రం అలాగే కొనసాగుతోందని విమర్శించారు. గత ఆదివారం జరిగిన కూరగాయల మార్కెట్ కూడా బురద, మురుగు నీళ్ల మధ్యనే నిర్వహించాల్సి రావడం ప్రజారోగ్యంపై అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. మరోసారి మార్కెట్ నిర్వహించాల్సిన పరిస్థితి రావడంతో వ్యాపారులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భ్రమరాంబ గుడి వెనుక భాగంలో మరియాల మణెమ్మ, ఆకులపాడు ఇంటి మధ్య గల్లీలో హెచ్ఎండబ్ల్యూఎస్ పైప్‌లైన్ పనుల సమయంలో డ్రైనేజీ లైన్లు దెబ్బతినడంతో ఈ సమస్య ప్రారంభమైందని తెలిపారు. గత రెండేళ్లుగా ఇదే సమస్య కొనసాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం ప్రజలపై ఉన్న నిర్లక్ష్యాన్ని బయటపెడుతోందన్నారు. అదేవిధంగా బౌరంపేట ఎస్సీ బస్తీలోని పోచమ్మ గుడి సమీపంలో కూడా గత మూడు సంవత్సరాలుగా మురుగునీరు ఇళ్ల ముందుగా ప్రవహిస్తోందని, పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారుల స్పందన లేక ప్రజలు విసిగిపోయారని తెలిపారు. గుడి ముందు నుంచే మురుగు ప్రవహించడం స్థానికులను తీవ్రంగా కలచివేస్తోందన్నారు. బౌరంపేటలో ఏ వీధికి వెళ్లినా డ్రైనేజీ సమస్యలే కనిపిస్తున్నాయని, ప్రజలు చెల్లిస్తున్న పన్నులు అభివృద్ధికి కాకుండా ఎక్కడ ఖర్చవుతున్నాయో చెప్పాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని బీజేపీ నాయకులు విమర్శించారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ సమస్యలపై వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని, లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి హెచ్చరించారు.



## జయసాయి లక్ష్మీ ఆటోమొబైల్స్ ఎంఎస్ ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభో త్సవ కార్యక్రమా నికి విచ్చేసిన ( టి జి ఐ డి సి )చైర్మన్ మువ్వాలి

తల్లాడ మండలం మే 28 విజన్ ఆంధ్ర : తల్లాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ సాయి లక్ష్మీ ఆటోమొబైల్స్ ఎంఎస్ ట్రాక్టర్ షోరూమ్ ను (బిజీ ఐ డి సి) చైర్మన్ మువ్వావిజయబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మువ్వా విజయబాబు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన వ్యవసాయ యంత్రాలు అందించడం ఎంతో అవసరమని తెలియజేసి, నిర్వాహకుల వ్యాపారాభి వృద్ధిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పొంగులేటి,మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## దోమలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి.

దోమ మే28,(విజన్ ఆంధ్ర): దోమ మండల కేంద్రంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంత కుమార్ ,గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మైనార్టీ సోదరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత

జన్నారం, మే 28 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండ లకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొర తతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభు త్వ ఆసుపత్రిలో కొన్ని రోజులుగా మందుల కొరత తీవ్రంగా వున్నదని బాదితులకు మందులు ఇవ్వలే క సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంత కాలం క్రితం గ్రామంలోని ఇంటింటికి ఆశా కార్యకర్త లు వైద్య సిబ్బంది వెళ్లి వ్యాదుల నిర్దారన చేసి ఆ వ్యాదుల నివారణ కొరకు మందులతో కూడిన ఒక సెట్ ను బాదితులకు అందించారు. వారికీ మందు లు రోజు వాడాలని సూచిస్తూ మందులు అయిపో యిన తరువాత మాకు సమాచారం అందించిన లేక మేమే సమాచారం తెలుసుకొని మీ ఇంటికి వ చ్చి మందులు ఇస్తామని జోరుగా ప్రచారం చేశారు. కాని అది ప్రచారం వరకే నిలిచిపోయింది ఆచరణ జరగడం లేదు కనీసం బాదితులు ఆసుపత్రికి వెళ్లి మందులు తీసుకుందాం అని అనుకున్న అక్కడ కొందరు సిబ్బంది బాదితులకు సరైన సమాదానం ఇవ్వడంలేదు. దీనిపై సంబందిత అధికారులు ప్రజాప్రతినిదులు స్పందించి ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## బక్రీద్ వేడుకలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

### - తాండూరు, వికారాబాద్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్



తాండూరు మే 28 (విజన్ ఆంధ్ర) వికారాబాద్ జిల్లాలో బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు వీలుగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఎస్పీ జిల్లాలోని తాండూర్ ఈద్గా మరియు వికారాబాద్ పట్టణంలోని అలంపల్లి ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఈద్గా వద్ద ప్రార్థనలకు హాజరయ్యే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో పండుగను జరుపుకోవాలని కోరుతూ, బక్రీద్ ప్రార్థనలలో పాల్గొన్న ముస్లిం సోదరులందరికీ జిల్లా ఎస్పీ గారు ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ ఈద్గా ల దగ్గర ప్రార్థనలకు వచ్చిన చిన్న పిల్లలకు ఈద్ ముబారక్ తెలుపుతూ చిన్నపిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

ఇట్టి కార్యక్రమం లో తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓకే కుటుంబంలో రెండు రోజుల వ్యవధిలో... అనారోగ్యంతో తండ్రి... విద్యుత్ షాక్ తో కొడుకు మృతి..రూపి రెడ్డి పల్లి లో విషాదఛాయలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ, మే 28( విజన్ ఆంధ్ర ).. ఒకే కుటుంబంలో రెండు రోజుల వ్యవధిలో తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా.. కొడుకు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన రూపురెడ్డిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యు లు.

పోలీసుల కథనం ప్రకారం రూపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కనుకుంట్ల సమ్మయ్య మంగళవారం (26 తేదీ) అనారోగ్యంతో మృతి చెందగా గురువారం అతని మూడు రోజుల కర్మ చేయడం కోసం అతని కుమారుడైన కనుకుంట్ల గోపి(46) గురువారం తెల్లవారుజామున కరెంటు మోటార్ వేసి డ్రంబులను నీళ్లు పట్టుండగా ఇంటి ముందు రేకులకు ఆనుకొని ఉన్న విద్యుత్ వైర్ తగిలి షాకుకు గురయ్యాడు. దీంతో గోపి అక్క అతన్ని రక్షించేందుకు వెళ్ళగా ఆమె కూడా షాకుకు గురై ఇద్దరు పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు పరకాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే గోపి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గోపి అక్క గాయాలతో ఆసుపత్రిలోనే చికిత్స పొందుతుంది.మృతునికి తల్లి, భార్య సంధ్య కుమారుడు కుమార్తె ఉ న్నారు.భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు



సమ్మయ్య గోపి

చేస్తున్నట్లు రేగొండ ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఈ సంఘటనతో రూపి రెడ్డి పల్లె గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి.

## జన్నారం మండలంలో ఘనంగా బక్రిత్ వేడుకలు

జన్నారం, మే 28 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండ లంలో బక్రిత్ పండుగ వేడుకలను ముస్లీం సోదరు లు ఘనంగా జరుపుకున్నారు. గురువారం రోజున బక్రిత్ పండుగను పురస్కరించుకొని మండలకేం ద్రం తోపాటు మండలంలోని పలు గ్రామాలలో ము స్లిం సోదరులు ఉ దయాన్నే ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు బక్రిత్ పండుగ శుభాకాంక్షలు తెలు పుకున్నారు.అదేవిధంగా మండలంలోని ప్రజాప్ర తినిదులు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛం ద సంస్థల వారు తదితరులు ముస్లీం సోదరులకు బక్రిత్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి జన్నా రం ఎస్ఐ ఉదయ్ కిరణ్ అద్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

# రైతు సమస్యలను గాలికి వదిలేసి... గాలిలో సంచరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..

### ...రైతులు పండించిన పంటను రోడ్డుపై వేసి నిప్పంటించిన,చలించని రాష్ట్ర ప్రభుత్వం

### రైతు గోస యాత్ర కాదు... బీజేపీ పార్టీ ప్రచార యాత్ర.మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గాటు విమర్శలు.

భూపాలపల్లి జిల్లా మే 28 (విజన్బి ఆంధ్ర )ఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమాగం ఉంది.

ప్రభుత్వ వైఫల్యాల మధ్య రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి కాక, ఎగుమతి అయిన ధాన్యం దిగుమతి కాక రైతులు అరిగోస పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గాలిలో తిరుగుతున్నాడు.

ముఖ్యమంత్రి స్వయాన ఆయన నియోజకవర్గం లో కూడా రైతులు రోడ్డు ఎక్కి నిరసన తెలిపే అద్వాన పరిస్థితి ఏర్పడింది అంటే ఒక్కసారి ప్రజలు ఆలోచించాలి.

ఇంకో రెండు మూడు రోజులో వర్షాలు పడే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహారిస్తుంది.

వర్షాలు పడి ధాన్యం తడిచే పరిస్థితి ఏర్పడితే తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

రైతు గోస – బీజేపీ భరోసా యాత్ర అని మొదలు పెట్టిన రాష్ట్ర బిజెపి నాయకత్వం మరీ వాళ్ళు రైతుల గోస చూడటానికి వచ్చినట్టు లేదు,బీజేపీ ప్రచారానికి వచ్చినట్టు హంగు ఆర్భాటాలు చేస్తున్నది.

ఇకనైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తో వ్యవహారించాలని సూచించారు.

అదే విదంగా రైతులకు విజ్ఞప్తి చేశారు.

దయచేసి మీ యొక్క మక్క పంటలు, వరి కోసిన తరువాత మీ యొక్క పంట పొలాలు కాలపెట్టడం వల్ల పర్యావరణం తో పాటు మీ యొక్క ప్రాణాల మీదకు వస్తుంది కాబట్టి పంట పొలాలను దగ్ధం చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరిది.

అదే విదంగా అధికారులు ఈ వేసవి కాలంలో ఇప్పటికే కొన్ని గ్రామాలల్లో మంచినీటి సమస్యలు తలేతున్నాయి కాబట్టి వాటిని పరిష్కారం కొరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ఎండ తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏదైన అత్యవసర పరిస్థితిలో తప్ప బయట తిరగొద్దని, ముఖ్యంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శిలాఫలకాలను ధ్వంసం చేసి శునకానందం పొందుతున్నారని, మీరు పాటించే సంప్రదాయాన్ని మీ తరువాత వచ్చే వాళ్ళు కూడా పాటిస్తారని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముస్లిం సోదరుల తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి కేంద్రంలోని ఈద్గాహ్‌లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. షాదీ ఖానాలు, ఈద్గాహ్‌ల అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ముస్లిం సోదర సోదరీమణులను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య కొ ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే కృతజ్ఞతా సదస్సును విజయవంతం చేయాలి.ఉద్యమ కారుల రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి పిలుపు.



భూపాలపల్లి జిల్లా మే 28 (విజన్ ఆంధ్ర ) తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌరవ డాక్టర్ చీమ శ్రీనివాస్ గారి అధ్యక్షతన ఈ నెల 31న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కొరకు తెలంగాణ ప్రభుత్వం కే కేశవరావు అధ్యక్షులుగా పొన్నం ప్రభాకర్ గారు అద్దంకి దయాకర్ గారు కోదండరాం గారు మోతే శోభన్ రెడ్డి గారు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ గార్లు సభ్యులుగా ఏర్పాటు చేసిన కమిటీకి జీవో నంబర్ 269 ద్వారా విస్తృతాధికారాలు కల్పించినందుకు కేకే కమిటీకి కృతజ్ఞతాపూర్వక సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు విధిగా హాజరై విజయవంతం చేయాలన్నారు.అలాగే కే కేశవరావు కమిటీ అతి త్వరగా ఉద్యమకారుల గుర్తింపును పూర్తి చేసి ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.

## గోరి కొత్తపల్లి లోసిసి రోడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్: నిమ్మల శంకర్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గోరి కొత్తపల్లి, మే 28 (విజన్ ఆంధ్ర ): గోరి కొత్తపల్లి మండల కేంద్ర బస్టాండ్ నుండి కొప్పుల మండలంలోని వసంతాపూర్ వారికి బీటీ రోడ్డు నిర్మాణం కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో నిధులు మంజూరు కాగా గురువారం గ్రామ శివారు మచ్చకుంట మోరీ దగ్గర నుండి బస్టాండ్ వరకు సిసి రోడ్ నిర్మాణం మరియు రోడ్డు తిరుపక్కల సైడ్ కాలువల నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ నిమ్మల శంకర్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## శివంపేట్ గ్రామ అభివృద్ధికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు

### ఎన్నికల హామీలను అమలు చేస్తున్న సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్

చౌడకూర్ మే 28 ( విజన్ ఆంధ్ర ) :- మండలం పరిధిలోని శివంపేట్ గ్రామంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో గ్రామంలో ఓపెన్ డ్రైనేజ్ వ్యవస్థ కారణంగా దోమల బెడద తీవ్రంగా ఉండేదని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామమంతా అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. గ్రామంలోని ప్రతి వీధిలో ఈ పనులు చేపట్టి పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా పగలు-రాత్రి తేడా లేకుండా స్పందిస్తూ, వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. శివంపేట్ గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజల సహకారంతో శివంపేట్‌కు మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్, ఉప సర్పంచ్ సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డ్ నెంబర్లు, ప్రజా ప్రతినిధులు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈద్గా అభివృద్ధికి తోడ్పాటును అందించాలి

### -ఈద్గా కమిటీ ప్రెసిడెంట్ యూసుఫ్ ఖాన్
### -ఈద్గా లో కమిటీ హాల్, బౌండరీ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ ఎమ్మెల్యేకు వినతి.

తాండూరు, మే 28 (విజన్ ఆంధ్ర): తాండూరు పట్టణం చంగిస్పూర్ రోడ్డు మార్గంలో ఉన్న ఈద్గా అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఈద్గా కమిటీ ప్రెసిడెంట్ యూసుఫ్ ఖాన్ సభ్యులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డిలకు బక్రీద్ సందర్భంగా హాజరైన చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా యూసఫ్ ఖాన్ మాట్లాడుతూ తాండూరు అభివృద్ధిలో భాగంగా ఈద్గా దగ్గర కమిటీ హాల్, బౌండరీ వాల్ నిర్మాణం, అదేవిధంగా పాత తాండూర్, తాండూరు పట్టణంలో 5 ఎకరాల చొప్పున ముస్లిం మైనారిటీలకు ప్రభుత్వం తరఫున గ్రేవ్ యార్డ్స్ కొరకు స్థలం కేటాయించాలని చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లను కోరినట్లు తెలిపారు. బక్రీద్ వేడుకలు హాజరై ముస్లిం మైనార్టీ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య అతిథులకు మరియు ఆయా పార్టీల నేతలకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో కమిటీ వైస్ ప్రెసిడెంట్ పసియోద్దిన్, నస్రిన్ పటేల్, సభ్యులు జుబెర్ లాల, జిలాని పటేల్, మోసిన్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్, ఫర్ వేజ్, పాషా వాటర్ సప్లై, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### మర్పల్లి మండలంలో ఘనంగా బక్రీద్ పర్వదినం

మర్పల్లి, మే 28 (విజన్ ఆంధ్ర ): త్యాగానికి ప్రత్యేకగా నిలిచిన బక్రీద్ పర్వదిన పండుగను మండలంలోని పట్లూర్, సిరిపురం, కొట్లాపురం, పంచలింగాలు, తుమ్మలపల్లి, కల్కోడ, భూచన్పల్లి, రావులపల్లి తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం స్థానిక ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న ముస్లిం ప్రజలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువకులు, పెద్దలు కొత్త దుస్తుల్లో సందడి చేశారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు



వారి వద్దకు వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. సామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకలు శాంతియుతంగా, ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

## టిడిపి వ్యవస్థాపకులు ఎన్ టి ఆర్ 103వ జయం తి వేడుకలు

జన్నారం, మే 28 (విజన్ ఆంధ్ర) : టిడిపి వ్యవ స్థాపకులు ఎన్ టి ఆర్ 103వ జయంతి వేడుకల ను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. తెలు గుదేశం పార్టి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని గురువారంరోజున జన్నారం మండలకేంద్రంలో పార్టీ శ్రేణులు జయంతి వేడుకలను ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా ఆ దిలాబాద్ పార్ల మెంటరి అడహక్ కమిటి సబ్యులు పులిశెట్టి శ్రీని వాస్ కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి సంబరాల ను జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చే శారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి నిరంతరం ప్రజా సేవకే అంకితం అయిన నాయకులు తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని అయన అన్నారు. ప్రజల కొరకు



రాష్ట్ర అబివృద్ధి కొరకు ఆయన అనేక సంక్షేమ పథకాలు ప్రారంబిం చి పేద ప్రజల గుండెలలో చెరగని ముద్ర వేసుకు న్నారని అయన అన్నారు. ఈ కార్య క్రమంలో పార్టి మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి ప్రసాద్, ఉపా ధ్యక్షులు గంధం పద్మారావు, తెలుగు యువత అ ధ్యక్షులు ముత్యంపల్లి నవీన్, నాయకులు పులిశె ట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఎల్తూరి శంకర్



బెల్లంపల్లి, మే 28 విజన్ ఆంధ్ర : తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కార్యదర్శిగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఎల్తూరి శంకర్‌ను నియమించినట్లు టీయూవీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ మేరకు నియామక పత్రాన్ని విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో ఎల్తూరి శంకర్ చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎల్తూరి శంకర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శి పదవిని అప్పగించిన టీయూవీ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తొడేటి శంకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# లోడింగ్ కార్మికులకు శాశ్వత హోదా కల్పించాలి

## కార్మిక శాఖ కార్యదర్శికి ఓరియెంట్ యూనియన్ సభ్యుల వినతి



బెల్లంపల్లి మే 28 విజన్ ఆంధ్ర కాసిపేట మండలం దేవాపూర్ గ్రామంలోని ఓరియంట్ (అదానీ) సిమెంట్ కంపెనీ లో పనిచేస్తున్న లోడింగ్ కార్మికులను శాశ్వత కార్మికులుగా గుర్తించాలని కోరుతూ ఓరియెంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గుర్తింపు సంఘం నాయకులు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందనకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్న లోడింగ్ కార్మికుల సమస్యలను ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదన్నారు. కార్మిక చట్టాల ప్రకారం వారికి శాశ్వత హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా కార్మిక సంక్షేమ మండలి సీఈఓ డాక్టర్ గంగాధర్, లేబర్ కమిషనర్ పమీల సత్పతి, జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వరంగల్, చీఫ్ కమిషనర్ ఆఫ్ లేబర్ (సెంట్రల్) హైదరాబాద్ అధికారులను కలిసి సమస్యలను వివరించినట్లు తెలిపారు.

కార్మికులకు చట్టపరంగా న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి భీమిని మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్లు మెరుగు శంకర్, సతీష్ రెడ్డి, సత్యనారాయణతో పాటు పార్వతి పెద్దిరాజు, అరుణ్, రమేష్, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పర్వదినాన A6 టీవీ అధినేత మహమ్మద్ అఫ్సర్‌కు జర్నలిస్టుల శుభాకాంక్షలు

**- సోదరభావం, త్యాగస్ఫూర్తికి ప్రతీక బక్రీద్ : డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు**

**- మత సామరస్యానికి పండుగలు వేదిక కావాలి**



(స్పెషల్ కరస్పాండెంట్) షాద్‌నగర్, మే,28 : పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని A6 టీవీ అధినేత మహమ్మద్ అఫ్సర్‌ను పలువురు జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్, సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు, టి.యు.డబ్ల్యు.జే (ఐ.జే.యు) ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, సీనియర్ జర్నలిస్ట్ ఆకుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం పెంపొందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే బక్రీద్ సందేశం మనిషిలో సేవాభావాన్ని, పేదల పట్ల కరుణను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సహనం, పరస్పర గౌరవం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మహమ్మద్ అఫ్సర్ మాట్లాడుతూ జర్నలిస్టులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందని తెలిపారు. సమాజంలో మత సామరస్యాన్ని కాపాడడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు, మిత్రులు పాల్గొని పరస్పరం బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ముగిసిన అఖండ హరినామ సప్తహం

తానూర్ : మే 28:విజన్ ఆంధ్ర : తానూర్ మండలంలోని జావుల గ్రామంలో గత ఏడు రోజులుగా భక్తిశ్రద్ధల తో కొనసాగుతున్న అఖండ హరినామ సప్తహం శనివారం తో ముగిసింది. చివరి రోజు కావడంతో మహిళలు ఉద యాన్నే మంగళ హారతు లతో సప్తహం లో పాల్గొన్నారు. బాలాజీ ఆధ్వర్యంలో ప్రతిరోజు కాగడ హారతి,గథభజన, సంకీర్తనలు నిర్వహిం చారు. అనంతరం గ్రామంలోని ప్రధాని నిధుల గుండా శోభయాత్రను నిర్వ హించి, జ్ఞానేశ్వరి పారాయణం చేశారు. దీంతో ఏడు రోజులుగా కొనసాగిన సప్తహం హాజరై న భజనదిండులను భజన బృందం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సప్తహం కు వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసులు. నాయకులు తదితరులున్నారు.

# కోమటి చెరువులో అక్రమ బోర్లు

**- మత్స్యకారుల ప్రాణాలకు ముప్పు.**

**- మత్స్యకారుల ప్రాణాలతో చెలగాటం.. కోమటి చెరువులో కరెంట్ షాక్ భయం.**

**- పట్టించుకోని అధికారులు.. గ్రామస్తుల ఆగ్రహం.**

చౌటకూర్ మే 28 ( విజన్ ఆంధ్ర ) :- మండలం పరిధిలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన కోమటి చెరువులో అక్రమంగా బోర్లు ఏర్పాటు చేసి పంట పొలాలకు నీటిని తరలిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే గత మూడు రోజులుగా చెరువులో బోర్లు దించి నీటిని పంపింగ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.చెరువు సంరక్షణ బాధ్యతలు చూసే అధికారులు బోర్లు వేయొద్దని పలుమార్లు సూచించినప్పటికీ, నిర్వాహకులు పట్టించుకోకుండా "ఎవరైతే చేసుకుంటారో చేసుకోండి" అన్నట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.అదే చెరువులో ప్రతిరోజూ చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు, బోర్లకు వినియోగిస్తున్న విద్యుత్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ షాక్‌కు గురై ప్రాణనష్టం సంభవించే



ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఈ అక్రమ బోర్ల వల్ల మత్స్యకారుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రతిరోజూ ఇదే చెరువులో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు.. బోర్లకు వాడుతున్న విద్యుత్ వైర్ల కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. కరెంట్ షాక్ తగిలి ప్రాణనష్టం జరిగితే బాధ్యులెవరని వారు ప్రశ్నిస్తున్నారు. అయినప్పటికీ కొంతమంది రైతులు చెరువులో విచ్చలవిడిగా బోర్లు దించి నీటిని తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఇక చెరువు తూము ఎప్పుడూ తెరిచి ఉండటంతో 24 గంటల పాటు నీరు వృథాగా బయటకు పోతుందని స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం వేసవి కాలంలోనే నీటి కొరత తీవ్రంగా ఉన్న సమయంలో ఇలా నిర్లక్ష్యంగా నీటిని వదిలేయడం వల్ల భవిష్యత్తులో సాగునీటి సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువు నీటి వృథాను అరికట్టి, అక్రమంగా బోర్లు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు.. కోమటి చెరువు తూము ఎప్పుడూ తెరిచే ఉంచడంతో 24 గంటల పాటు నీరు వృథాగా బయటకు పోతోంది. ఒకవైపు భానుడి భగభగలకు చెరువులు ఎండిపోతుంటే.. మరోవైపు ఇలా నిర్లక్ష్యంగా నీటిని వదిలేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. భవిష్యత్తులో సాగునీటికి తీవ్ర కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ బోర్లను తొలగించి, నీటి వృథాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన కరపత్రం విడుదల చేసిన మోత్కుపల్లి



జూన్ 21 2026 నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం కరపత్రాన్ని మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహ విడుదల చేశారు. ఈరోజు కొత్తకోట పట్టణంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసి ఉద్యమకారుల సమ్మెలను కరపత్రం విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పింఛన్ మరియు గుర్తింపు కార్డు ఇవ్వాలి అని ప్రధాన డిమాండ్తో ఈనెల 21న ఇందిరా పార్క్ లో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంజ గళ్ళ విజయ్, దూళీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ముపురి కుమార్, మీసాల మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు జాతిని నలిదిక్కుల వ్యాపింపజేసిన మహనీయుడు ఎన్టీఆర్: -కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 28, (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : తెలుగుజాతి పౌరుషాన్ని దశ దిశలా వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 103వ జయంతి వేడుకలను ఈరోజు వీధి వీధిన వాడవాడలా ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు తోపాటు కాంగ్రెస్ నాయకులు సైతం ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ లు ద్విచక్ర వాహన ర్యాలీలు రక్తదానాలు అన్నదానాలు గొప్పగా నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని బండి రమేష్ గారు సందర్శించారు. ఈ శిబిరం నిర్వాహకుడు వెంకట్రావు ని రమేష్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు గరికపాటి రామ్మోహన్ రావు కూడా హాజరయ్యారు .వసంత నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి రమేష్ గారు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఇక్కడ కార్యక్రమానికి వేలాది మంది తెలుగుదేశం పార్టీ అభిమానులు హాజరయ్యారు. అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ప్రగతి నగర్ తో పాటు ఎన్టీఆర్ ఘాట్ వద్ద జరిగిన ఎన్టీఆర్ జయంతి కార్యక్రమానికి బశీడి రమేష్ హాజరై ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు ఇవ్వాలి:డాక్టర్ పిడమర్తి రవి

తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని అదేవిధంగా ఉద్యమకారులకు పింఛన్ గుర్తింపు కార్డు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈరోజు నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన సమ్మహాక సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించిన పిడమర్తి రవి జూన్ 21న ఇందిరా పార్కులో నిర్వహించే ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని వేలాది మంది ఉద్యమకారులు వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు హాజరవుతారని అన్నారు. ఇంక నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ



ఉద్యమకారులు రాములు నాయక్, ధర్మరాజు, గుడిపల్లి రవి, దూళీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, జయశంకర్, దూళీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, పోలే నరేందర్, గుడిపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాని విజయవంతం చేయండి:పిడమర్తి రవి

జూన్ 21న ఇంద్ర పార్క్ లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు ఈరోజు వనపర్తి పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉల్యంకొండ రాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మరియు ఉద్యమకారులకు గుర్తింపు కార్డు అదేవిధంగా పింఛన్ ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతో జూన్ 21న చేపట్టిన ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు హాజరవుతారని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర్ల సత్యం, ఓయు జేఏసీ అధ్యక్షులు ఎం.ఎ రహీం, అన్వర్ పి యు జేఏసీ నాయకులు, ప్రజా వాగ్గేయకారులు రాజారాం ప్రకాష్, తెలంగాణ గాంధీ యాదగిరి,ఎజీూ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా, దూళీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, ముప్పారం కుమార్, రొడ్డ నిరంజన్, మీసాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

## - కాగజ్ ఘట్ గ్రామ వార్డు సభ్యులు సయ్యద్ రిజ్వాన్

ఇబ్రహీంపట్నం, మే 28 (విజన్ ఆంధ్ర ): మంచాల మండలం కాగజ్ ఘట్ గ్రామంలో ముస్లింలు గురువారం బక్రీద్ పండుగ నిర్వహించారు, ముస్లిం సోదరులు మసీదులో, ఈద్గాలలో ప్రార్థనలు చేపట్టారు, ముస్లిం మత పెద్దలు బక్రీద్ పండుగ ప్రత్యేకతను చదివి వినిపించారు, అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ముస్లింలు ఒకరికొకరు మాంసాహారాన్ని పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సభ్యులు రిజ్వాన్, ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. త్యాగంతో పాటు మనోవాంఛ, అసూయ, రాగద్వేషాలు, స్వార్థం విడిచిపెట్టి మానవతను వెదజల్లాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవం వంటివి పెంపొందించేందుకు పండుగలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న వారికి సాయం చేయడం, భక్తి భావంతో అన్ని పంచుకోవడం వంటి ఎన్నో గొప్ప లక్షణాలను బక్రీద్ సూచిస్తుందని చెప్పారు. ముస్లిం సోదరులు ప్రవక్త శాంతి బోధనలను అనుసరించాలని సూచించారు. తోటి వారి పట్ల త్యాగం కరుణ సహనం ప్రదర్శించాలని సందేశాన్ని బక్రీద్ నుంచి నేర్చుకోవాలని పేర్కొన్నారు. బక్రీద్ వేడుకల్లో ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది...

## పార్టీ సిద్ధాంతాలే కార్యకర్తలకు దిశా నిర్దేశం...

## 11 వ క్లస్టర్ ను సందర్శించిన డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి, మే 28 : తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి కార్యకర్తలే పునాది అని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. గురువారం చెన్నారెడ్డి కాలనీలో మహానాడు 2 వ రోజు కార్యక్రమం 11వ క్లస్టర్ ఇంచార్జ్ పుష్పావతి యాదవ్ ఆధ్వర్యంలో 38,39,40,41 క్లస్టర్లకు సంబంధించిన మహానాడు కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతరం పుష్పావతి యాదవ్ ఆధ్వర్యంలో భారీ కేకును ఏర్పాటు చేసి జిల్లా ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి చేతుల మీదుగా కట్ చేసి అక్కడున్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం



అభ్యున్నతి కోసమే తెలుగుదేశం పార్టీని ఆనాడు అన్న నందమూరి తారక రామారావు స్థాపించారని గుర్తు చేశారు. పార్టీ సిద్ధాంతాలే కార్యకర్తలకు దిశా నిర్దేశం అని పేర్కొన్నారు. అనంతరం 11వ క్లస్టర్ ఇన్చార్జ్, టిడిపి రాష్ట్ర సీనియర్ మహిళా నేత పుష్పావతి యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాతనే రాష్ట్రంలో మహిళలకు రాజకీయంగా గుర్తింపు లభించిందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని, మహిళలకు సముచిత స్థానం కల్పించిన ఏకైక పార్టీ టిడిపి అని చెప్పారు. మొదటిరోజు మహానాడు కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాబోయే స్థానిక సంస్థల శాసనసభ ఎన్నికలలో 33% మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పడం ఎంతో శుభ పరిణామం అని పేర్కొన్నారు. అనంతరం పుష్పావతి యాదవ్ తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను డాలర్స్ దివాకర్ రెడ్డి చేతుల మీదుగా శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 38 క్లస్టర్ ఇంచార్జ్ విశ్వనాథన్ అధ్యక్షులు సంతోష్, కార్యదర్శి శ్రీనివాసులు, హేమలత, 39వ యూనిట్ ఇంచార్జ్ మురుగ, సహ యూనిట్ ఇన్చార్జి రాధికా అధ్యక్షులు ధర్మారెడ్డి కార్యదర్శి రాధిక నాయుడు సుబ్రహ్మణ్యం ఆదిలక్ష్మమ్మ వెంకటేష్ విజయ 40 వార్డ్ యూనిట్ సభ్యులు రాజ్ కుమార్ అధ్యక్షుడు బాలాజీ, నారాయణ 41వ వార్డు యూనిట్ సభ్యులు కే.వి.రమణ, ఇన్చార్జి సూరి కుమారి, నార్మల్ ప్రకాష్, మురళి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎం విజయన్ పై అక్రమంగా ఈడి దాడులు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 28, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బిజెపి ప్రభుత్వం సిపిఎం పార్టీ కేరళ మాజీ సీఎం పినరాయి విజయన్ అక్రమంగా ఈడి దాడులను నిరసిస్తూ, మేడ్చల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దానం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మండల కమిటీ సభ్యులు డి నరసింగరావు మాట్లాడుతూ, కేరళ మాజీ సీఎం పినరాయి విజయన్ పైన ఎలాంటి కేసులు లేకుండా ఈడి ని ఉపయోగించుకొని బిజెపి దాడులు చేయించడం అనేది సరైన పద్ధతి కాదు అని అన్నారు. ఈ డి నిర్వహించిన సోదాలు పినరాయి విజయన్ సిపిఎం పార్టీ యొక్క నిజాయితీ స్పష్టంగా ప్రజలకు తెలిసింది. ఈడి ని ఉపయోగించుకొని దాడులు చేసినంత మాత్రాన ఎవరు భయపడరు, ప్రజల తరఫున ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటాం ఇది బిజెపి ,కాంగ్రెస్ గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. అవినీతిపరులు , రేపిస్టులు బిజెపి, కాంగ్రెస్ లో ఉన్నారని విమర్శించారు.పినరాయి విజయన్ ముఖ్యమంత్రి పదవి పోయినా వెంటనే కిరాయి ఇంట్లోకి వెళ్లారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు యాదగిరి, దేవమ్మ, సంపూర్ణ, సత్యమని, బాలమని, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డు గుర్తింపుతో పాటు అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న బి.రాజ్‌కుమార్

ఇబ్రహీంపట్నం, మే 27 (విజన్ ఆంధ్ర ) : సామాజిక సేవా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బి.రాజ్‌కుమార్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు “అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు--2026” ప్రదానం చేశారు. కళానిలయం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ అబిడ్స్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్‌లో నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో ఒకే వేదికపై 135 మంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించిన సందర్భంగా ఏర్పాటుచేసిన విశేష కార్యక్రమానికి రాజ్‌కుమార్ అందించిన సేవలను గుర్తిస్తూ గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం సర్టిఫికేట్‌ను అందజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డు స్థాయిలో గుర్తింపు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ... తనకు లభించిన ఈ గౌరవాలు సమాజ సేవకు మరింత ప్రేరణనిస్తాయని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తూ సామాజిక అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, సాంస్కృతిక రంగ ప్రముఖులు పాల్గొని బి.రాజ్‌కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. కాగా, రాజ్‌కుమార్ కుమారుడు, ఎన్ఎస్‌యూఐ నాయకుడు బి.వినయ్ కుమార్ కూడా అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ప్రదానం చేసిన “అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు--2026” అందుకోవడం విశేషం. తండ్రి, కుమారుడు ఒకే కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకోవడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు, ప్రశంస పత్రాలు మరిన్ని అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

## సంస్కృతి స్కూల్లో ఈనెల 31న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి: కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్

చేవెళ్ల, మే 28 (విజన్ ఆంధ్ర): ఈనెల 31న చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ (పామేన) సంస్కృతి స్కూల్‌లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 14వ వార్డ్ కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గురువారం సంస్కృతి స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో పలు ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపల్ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా హాజరై పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ‘పులిగోరు’ చే టీడీపీ సీనియర్ కార్యకర్తలకు సన్మానం..

తిరుపతి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అదే పార్టీలో కొనసాగుతున్న పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలను తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీవారి చిత్రపటాలను బహూకరించారు. మహానాడు రెండవ రోజు అయినా గురువారం టిడిపి కార్యాలయంలో పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నందమూరి తారక రామారావు అభిమానులుగా, తిరుపతి నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులతో నిమిత్తం లేకుండా కేవలం నందమూరి తారక రామారావు పై ఉన్న అభిమానంతో పార్టీ కార్యకర్తల్లా కాకుండా సుశిక్షితులైన సైనికుల్లాగా పార్టీ అభివృద్ధి కోసం, అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తూనే ఉన్నారని కొనియాడారు. అలాంటి వారిని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మరువదని, వారికి రాబోయే రోజులలో పార్టీలో సముచిత స్థానం గౌరవం లభిస్తాయని పులిగోరు మురళీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని ఆయన శాలువాతో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. సన్మానం స్వీకరించిన వారిలో సూరా సుధాకర్ రెడ్డి, రామదాసు ముని రామయ్య, గాలి రాజేంద్రనాయుడు, టీటీడీ ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ మధు, దుర్గాప్రసాద్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు పార్టీ నేతలు దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, ఈతమాకుల హేమంత్ యాదవ్ గంజి సుధాకర్ రెడ్డి చింతా భరణి యాదవ్, ఎస్ వి ఎం వెంకటేష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షం వస్తుందని తెలిసినా.. ధాన్యం సేకరణలో విఫలమైన ప్రభుత్వం

**60 శాతం ధాన్యం రోడ్లపైనే**

**- అకాల వర్షాలు కురుస్తాయని సమాచారం ఉన్నప్పటికీ..**

**- యాసంగి వరి ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని**

**-అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆరోపించారు**

చౌటకూర్ మే 28 (విజన్ ఆంధ్ర):- మండలం శివంపేటలో అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని బీఆర్ఎస్ అందోలు అసెంబ్లీ నియోజకవర్గ అగ్రనేత పట్లోళ్ల జైపాల్రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. యాసంగి వరి ధాన్యం ఎంత సాగవుతుందో అధికార యంత్రాంగం వద్ద స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం వల్లనే రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కోతలు కోసి నెల రోజులవుతున్నప్పటికీ, తూకం వవే, రైస్ మిల్లులకు తరలించడంలో నిర్వహకులు అలసత్వం ప్రదర్శించారని ధ్వజమెత్తారు. రైతులు లబోదిబోమంటున్న పట్టించుకోని అధికార యంత్రాంగం..రెవెన్యూ, పౌర సరఫరాలు, రవాణ శాఖల మధ్య సమన్వయం కొరవడటం వల్లనే ధాన్యం తడిసి ము ద్దయిందని విచారం వ్యక్తం చేశారు రోజుల తరబడి ధాన్యం అరబెట్టి, కాపల ఉంటున్న రైతులు అకాల మరణం చెందుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కావడం లేదని ఆరోపించారు. ధాన్యం సేకరించాలంటూ అధికారులకు మొ రపెట్టుకుంటున్నా అధికార యంత్రాంగం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రైతులకు టోకన్లు జారీ చేసినా తూకం వేయడం లేదన్నారు. రోడ్లపై కల్లాలో ఎక్కడ చూసిన వరి ధాన్యం కుప్పలు కుప్పలుగా నిల్వలు పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్పోల్ గ్రామంలో వంద లారీల ధాన్యం పండితే, ఇప్పటి వరకు 30 లారీల ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలించారని అన్నారు. గ్రామంలో ఎక్కడ చూసిన



అరబెట్టి కుప్పలు పోసిన ధాన్యమే కనిపిస్తుందని క్రాంతికిరణ్ తెలిపారు.అందోలు నియోజకవర్గంలో తీవ్ర నిర్లక్ష్యం అందోలు అసెంబ్లీ నియోజకర్గంలో దాదాపు ఇదే పరిస్థితి నెలకొన్నదని, మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర రాజనరసింహ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఎప్పటికప్పుడూ సమన్వయపర్చడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. ధాన్యం తూకం చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని. డిమాండుకు తగ్గట్లుగా హమాలీలను నియమి ంచకపోవడంతో ఎక్కడికక్కడ నిల్వలు పేరుకుపోయాని ఆరోపించారు. అదనంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి హమాలీల సంఖ్య పెంచి కొనుగోళ్ల వేగం పెంచాలని డిమాండ్ చేశారు.రెండు రోజుల్లోగా ధాన్యం సేకరణ పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ వరి తుకాల సమయం ముంచుకోస్తుందని, అప్పటిలోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ వచ్చాక అన్నదాతల కష్టాలు వర్ణాతీతంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు చౌకంపల్లి శివకుమార్, నాయకులు దర్శన్ రెడ్డి, మిరియాల రాములు, పెద్దోల్ల విష్ణువర్ధన్ రెడ్డి, తుంగె మల్లేశం, అనిల్ రెడ్డి, తలారి దేవయ్య, బేగరి అశోక్, జొన్నాడ రాంరెడ్డి తదితరులులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్ ఆగడాలు: తూములు ఎత్తేస్తున్నా చర్యలు శూన్యం....?

**బిఇరిగేషన్ శాఖ సహకారం లేకుండా తూములెత్తడం సాధ్యమా మాజీ అధ్యక్షుడి పాత్రపై అనుమానం...?**

**బి మత్స్య శాఖ ఏడీ అనుమతి లేకుండా ఒక్కో భాగం రూ.6000కి విక్రయం సాధ్యమా...?**

**బి ఇరిగేషన్ మత్స్యశాఖ అధికారుల కనుసైగల్లోనే దందా జరుగుతోందా..?**

**- అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల 500 ఎకరాల ఆయకట్టు బలి....?**

**-కాంట్రాక్టర్ స్వలాభం కోసం చెరువు ఖాళీ: దాహంతో అలమటిస్తున్న మూగజీవాలు....!**

చింతకాని, మే 28. విజన్ ఆంధ్ర.. నీళ్లు లేక మూగజీవాలు దాహంతో అల్లాడిపోతున్నాయి. భూగర్భ జలాలు రోజురోజుకు పాతాళానికి పడిపోతున్నాయి. బోర్లు, బావులు పూర్తిగా ఎండిపోయి నీటి కోసం జీవరాశి విలవిల్లాడుతున్న దుస్థితి నెలకొంది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండల పరిధిలోని నామవరం-జగన్నాథపురం రెవెన్యూ పరిధిలోని తుమ్మలమ్మ చెరువు పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. ఈ పరిస్థితికి చాపల చెరువు కాంట్రాక్టర్ స్వలాభాపేక్షే కారణమని ఆయకట్టు రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రాత్రి ఐదు గంటలకు తూములు తీసి ఉదయం ఐదు గంటలకు తిరిగి మూసివేస్తున్నారని, అలా రాత్రివేళల్లో నీటిని ఇష్టానుసారంగా విడుదల చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీని వెనుక కొందరి అండదండలు ఉన్నాయన్న అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ సహకారం లేకుండా నీటి విడుదల సాధ్యం కాదని, చెరువు పరిధిలోని తూముల తాళాలు సంబంధిత శాఖ వద్దనే ఉంటాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇరిగేషన్, మత్స్యశాఖ అధికారులకు తెలియకుండా ఇదంతా జరిగే అవకాశమే లేదని, వారి కనుసైగల్లోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయేమోనని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలో చెరువుల్లో నీళ్లు లేక అడుగంటినా మిగిలిన నీటిని కూడా తోడేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన చెరువు భాగాలను ఒక్కో భాగం రూ.6,000 చొప్పున విక్రయిస్తున్నారని, ఇలా బహిరంగంగా అమ్మకాలు జరుగుతుంటే సంబంధిత మత్స్య శాఖ అనుమతులు ఎలా వచ్చాయని రైతులు నిలదీస్తున్నారు. పదవీకాలం ముగిసినా కొందరు ఇంకా జోక్యం చేసుకుంటూ కాంట్రాక్టర్‌కు సహకరిస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కాంట్రాక్టర్‌ను రైతులు నిలదీస్తే బెదిరింపులకు దిగుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ చెరువు ఆయకట్టు కింద దాదాపు 500 ఎకరాలకు సాగునీరు అందుతుందని, నీటిని నిరంతరం విడుదల చేయడం వల్ల రాబోయే ఖరీఫ్ పంటకు తీవ్ర ఇబ్బందులు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంట్రాక్టర్ లాభాపేక్ష కోసం నీళ్లను విడుదల చేస్తూ భాగాల అమ్మకం, దీనికి సంబంధిత శాఖల అనుమతులు, ఇరిగేషన్ శాఖ పాత్రపై జిల్లా కలెక్టర్ వెంటనే లోతైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి 500 ఎకరాల ఆయకట్టును, మూగజీవాలను కాపాడాలని రైతులువేడుకుంటున్నారు......

## బక్రీద్ సందర్భంగా ఎంఏ సభ్యుల అన్నదానకార్యక్రమం

బెల్లంపల్లి మే 28 విజన్ ఆంధ్ర త్యాగం, విశ్వాసం, ప్రేమ, మానవ సేవలకు ప్రతీక అయిన పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని తాండూర్ మండలంలో ఎంఏ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో పలువురు పాల్గొని పేదలకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం పెరగాలని ఆకాంక్షించారు.
అల్లాహ్ కరుణతో ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు నిండాలని ప్రార్థిస్తూ ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.
ఎండి దావూద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జక్రియ, ఇలియాస్, ఈసా, సుబూర్, ఇబ్రహీం, సిద్ధిక్, జుబేర్, జాహెద్, జాకీర్, ఇర్ఫాన్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు..

## డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగింపు

### సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

బెల్లంపల్లి మే 28 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మండలంలోని విఓఏ లు చేపట్టిన సమ్మె 11వ రోజుకు చేరుకుంది. తమ డిమాండ్ల సాధన కోసం విఓఏ లు నిరవధిక సమ్మె చేస్తున్నారు.
ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ వీవోఏలకు రూ. 26 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రూ. 10 లక్షల బీమా సదుపాయం కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లులు, బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.
విఓఏ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పదోన్నతులు కల్పించాలని, 58 జీవోను సవరించి హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.
ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు సమ్మెను విరమించేది లేదని విఓఏ లు స్పష్టం చేశారు.

## కొడవటంచ ఆలయాన్ని దర్శించుకున్న మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మే 28. (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని శ్రీ కొడవటంచ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన మనసుకు ప్రశాంతతను కలిగిస్తుందని, రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్ ఎన్. సంపత్ రావు,ఆలయ నిర్వాహకులు, స్థానిక భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాకర్లపల్లి మాజీ సర్పంచ్ కుసుంబ. రంజిత్ కుమార్, జూపాక భాస్కర్, వాడికారి కిషన్ రావు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాల సాధనకే టీడీపీ కృషి

### బెల్లంపల్లిలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు




బెల్లంపల్లి, మే 28 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ, టీఎన్టీయూసీ కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. మణిరామ్ సింగ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని అన్నారు.
రెండు రూపాయలకు కిలో బియ్యం, మద్యపాన నిషేధం, మండల వ్యవస్థ పునరుద్ధరణ వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.
సింగరేణిలో వేలాది నిరుద్యోగ యువకులకు పారదర్శకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని తెలిపారు.
ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నుంచి కాపాడాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బొల్లు మల్లయ్య, సిహెచ్ రమేష్, దాసరి శ్రీనివాస్, ఆర్. గంగాధర్ గౌడ్, ఓ. జీవరత్నం, ఎస్కే అస్గర్ బాషా, ఎండి యాసిన్, ఎం. రాజయ్య, పుల్లూరి భూషణ్, బి. సత్యనారాయణ, మాదాసి గోపాల్, పి. రాములు, తివారి, గైని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు ఎన్టీఆర్

అన్నారు. ఆడబిడ్డలకు చీరలతోపాటు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో ఎన్టీఆర్ స్ఫూర్తి ఉంది బలహీన వర్గాలు పాలకులుగా మారడం వెనక అన్నగారి సహకారం ఉంది పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పేదలు ఆత్మ గౌరవంతో బ్రతికే అవకాశం కల్పించిన ఘనత ఎన్టీఆర్ ది మా ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాల్లో ఇందిరమ్మ, ఎన్టీఆర్ స్ఫూర్తి కనిపిస్తుంది . ఇందిరమ్మ ఒక తరం అయితే.. ఎన్టీఆర్ ఒక శకం.. ఆ ఇద్దరి స్ఫూర్తితో ప్రజా పాలన అందిస్తున్నాం
అన్నగారు ఆనాడు ఆడబిడ్డలకు కల్పించిన హక్కుల స్ఫూర్తిగా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాం
రైతును రాజును చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుంది
ఆనాడు రాజీవ్ గాంధీ గారు స్థానిక సంస్థల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్ కల్పిస్తే అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ ది
అన్నగారి స్ఫూర్తితోనే నిరుపేదలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకున్నాం
మా ప్రభుత్వం వచ్చాక మొదటి ఏడాదిలోనే 65 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం మహిళల కోసం 60 వేల కోట్లు ఖర్చు చేశాం
ఉపఎన్నికల్లో మీ అందరూ అండగా ఉండటం వల్లే ప్రజా పాలన ముందుకు సాగుతోంది. భవిష్యత్ లోనూ మీ సహకారం ఇలాగే కొనసాగాలి . 2034 వరకు ప్రజా ప్రభుత్వానిదే అధికారం
హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం . 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నాం. ప్రపంచ దిగ్గజ కంపెనీలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తాం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు.

# బిల్డర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**నెరట్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లయన్ డి. కోటేశ్వరావు బాధ్యతల స్వీకారం**

**సంధ్యా కన్వెన్షన్‌లో ఘనంగా కార్యక్రమం.. శుభాకాంక్షలు తెలిపిన అన్నెం కోటిరెడ్డి**



కుత్బుల్లాపూర్, మే 28 (విజన్ ఆంధ్ర): నెరట్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లయన్ డి. కోటేశ్వరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంధ్యా కన్వెన్షన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి కోటేశ్వరావును ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ డి. కోటేశ్వరావు మాట్లాడుతూ, "వెస్ట్ జోన్ బిల్డర్స్ ఫౌండర్స్ నాపై ఉంచిన విశ్వాసంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ప్రస్తుతం బిల్డర్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. అసోసియేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్ట రమేష్ పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ బిల్డర్స్, సంఘ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు.



బోనకల్, మే 28 (విజన్ ఆంధ్ర) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103 వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్, స్వీట్లు పంచటం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మకు ప్రతీక, తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలల విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ ని ఈ తెలుగు గడ్డ మరువదని అన్నారు. ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ జిల్లా రైతు సంఘం నాయకులు నందమూరి సత్యనారాయణ మాజీ తెలుగు యువత జిల్లా కార్యదర్శి, మైనేని రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొంగర జగన్మోహన్రావు, రావినూతల 12వ వార్డు మెంబర్ కట్టా శైలజ, పెద్ద బీరవల్లి మూడో వార్డు మెంబర్ పిట్టల నరసింహారావు,మండల నాయకులు పాటిబండ్ల సుబ్బారావు, సంద్ర ప్రసాద్, బండి రామారావు కంచేటి వెంకటేశ్వర్లు, పులగం హనుమంతరావు, తూటిపల్లి శ్రీను, వెంకట్రావు, మల్లెబోయిన శేఖర్ బస్తాల బాబు, షేక్ ఇర్ఫాన్, షేక్ అఫ్రాన్, కోమ్మినేని వెంకటేశ్వరరావు పెరబత్తిని కృష్ణ, బూసి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక ఉద్యమంలో భాగస్వామ్యమే సిపిఐ సభ్యత్వం

**బ్రాహ్మణపల్లిలో సిపిఐ సభ్యత్వ కార్యక్రమం విజయవంతం**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ**



బోనకల్, మే 28 (విజన్ ఆంధ్ర) : భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) సభ్యత్వం అనేది ఒక రాజకీయ అనుబంధం మాత్రమే కాదని, అది కార్మికులు, రైతులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడే ఒక చారిత్రక ఉద్యమంలో భాగస్వామ్యం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ దేశంలో సిపిఐ వందేళ్ల ప్రస్థానంలో సాగించిన ప్రజాపోరాటాల ద్వారా సాధించిన విజయాల స్ఫూర్తితో భవిష్యత్లో ప్రజల హక్కుల కోసం పోరుబాటలో ముందుకెళ్తామని అన్నారు. మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాల పునాదులపై సిపిఐ ఆవిర్భవించిందని తెలిపారు. భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టు పార్టీది ప్రముఖ పాత్ర అని పేర్కొన్నారు. దేశంలో భూసంస్కరణలు, కార్మిక హక్కులు, అనే సంక్షేమ పథకాలు కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా వచ్చాయని గుర్తు చేశారు. పేదలు, దళితులు, మైనార్టీలు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ప్రజల హక్కుల సాధన కోసం సిపిఐ నిరంతర పోరాటాలు చేస్తోందన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు నేటికి పూర్తిగా అమలుకావడం లేదని, నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికే ప్రమాదం వచ్చిపడిందని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల రాకముందు, అనంతరం మొత్తంగా పెట్రోల్, డిజిల్ 4 సార్లు పెంచి సామాన్యుల నడ్డివిరిచాడని ఎద్దేవా చేశారు. మహిళలు, మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని, విభజన, విద్వేష రాజకీయాలలో బిజేపీ దేశ సమగ్రతకు సవాల్ గా మారిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం, కార్పోరేట్ సంస్థల ఆధిపత్యం పెరిగిపోయి దేశ సంపద కార్పోరేట్ల జేబుల్లోకి వెలుతుందన్నారు. ఆయా సమస్యలపై సిపిఐ నిర్మాణాత్మక ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన పార్టీలో, సభ్యత్వం ద్వారా ఒక వ్యక్తి భావజాలం, సిద్దాంతం, సమాజ మార్పుపై స్పష్టత పొందేందుకు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గుడిద కృష్ణ, ఉపసర్పంచ్ ఏలూరి రమేష్, సహాయ కార్యదర్శి చావా గోపాలకృష్ణ, మాజీ ఎంపిటిసి కొంగర రామారావు, సిపిఐ మండల నాయకులు మడుపల్లి వెంకటేశ్వర్లు, మందడపు కృష్ణయ్య, వంగాల హనుమంతరావు, పారుపల్లి నరసింహారావు, పారుపల్లి జోగారావు, గుడిద సత్యం తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో గాలి వాన బీభత్సం

దమ్మపేట, మే 28 (విజన్ ఆంధ్ర ) : దమ్మపేట మండల కేంద్రంలో గురువారం ఉదయం ఒక్కసారిగా కురిసిన గాలివాన బీభత్సం సృష్టించింది. గత వారం రోజులుగా మండుతున్న ఎండలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుండగా, ఉదయం వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఆకాశం మేఘావృతమై మోస్తరు వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీయడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. బలమైన గాలుల ప్రభావంతో మండల కేంద్రంలోని పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రాష్ట్రీయ రహదారిపై భారీ వృక్షాలు పడిపోవడంతో సమాచారం అందుకున్న అధికారులు, సిబ్బంది వెంటనే సంఘటనా స్థలాలకు చేరుకుని యుద్ధ ప్రాతిపదికన చెట్లను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

అకాల వర్షం కారణంగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఎండల నుండి ఉపశమనం పొందినప్పటికీ, ఈదురుగాలుల కారణంగా కొంత నష్టం జరిగినట్లు సమాచారం. అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కోమటి చెరువుకు నీటి ప్రవాహానికి అడ్డుకట్టలి

**- రైతు అక్రమంగా మట్టి కట్ట వేయడంతో గ్రామస్తుల్లో ఆందోళన**

**- ఫిర్యాదులు చేసినా స్పందించని ఇరిగేషన్ అధికారులు..**

**- చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

చౌటకూర్ మే 28 ( విజన్ ఆంధ్ర):– మండల పరిధిలోని ఉప్పర్‌గూడెం గ్రామానికి చెందిన కోమటి చెరువుకు నీటి ప్రవాహం నిలిచిపోయేలా ఓ రైతు భారీగా నల్ల మట్టితో ఆయకట్ట వేయడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులోకి వచ్చే సహజ నీటి మార్గాన్ని అడ్డుకోవడంతో ప్రస్తుతం నీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, చెరువుకు నీరు చేరకుండా ఉద్దేశపూర్వకంగా పెద్ద ఎత్తున మట్టి కట్ట నిర్మించారని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే రానున్న వర్షాకాలంలో కూడా చెరువులోకి చుక్క నీరు చేరని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుపై ఆధారపడిన రైతులు, పశువుల పెంపకదారులు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని చెబుతున్నారు.ఈ విషయంపై పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని గ్రామస్తులు ఆరోపించారు. అధికారులు గ్రామానికి వచ్చి పరిశీలించినప్పటికీ "ఎలాంటి సమస్య లేదు" అంటూ వెళ్లిపోయారని తెలిపారు. దీంతో అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు మండిపడుతున్నారు.

అయకట్ట వేసిన రైతును ప్రశ్నించగా, "నా సొంత డబ్బులతోనే ఈ మట్టి కట్ట వేశాను. నీరు పంట పొలాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను" అని సమాధానం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే ఈ నిర్మాణానికి సంబంధించి ఇరిగేషన్ శాఖ లేదా గ్రామ పంచాయతీ అధికారుల నుంచి అనుమతి తీసుకున్నారా అని ప్రశ్నించగా స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా ఫోన్ కట్ చేస్తున్నారని ఆరోపించారు.ఇష్టారాజ్యంగా నిర్మించిన ఈ మట్టి ఆయకట్టను వెంటనే తొలగించి కోమటి చెరువుకు సహజ నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..

భూపాలపల్లి జిల్లా,రేగొండ,మే 28 (విజన్ ఆంధ్ర ) : రేగొండ మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన వజ్జీర్ నివాస్ పటేల్ శృతి గార్ల కుమార్తె చి.శ్రీశ్రీ విద్య నూతన వస్త్ర పల పుష్పం కరణ కార్యక్రమం గురువారం జరగగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కార్యక్రమానికి విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పెద్దశీపల్లి మాజీ సర్పంచ్ పసుల ప్రియాంక రత్నాకర్ ఉప సర్పంచ్ సకినాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## బక్రీద్ పండుగ త్యాగం.. భక్తి,విశ్వాసానికి ప్రతీక

యాదాద్రి మే 28 వలిగొండ (విజన్ ఆంధ్ర) బక్రీద్ పండుగ త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక అని మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను,సోదర భావాన్ని అందరూ అనుసరించాలని మజీద్ అధ్యక్షులు మహమ్మద్ అఖిల్ అన్నారు.బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను గురువారం వలిగొండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా నిర్వహించారు.ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలోని గుట్ట వద్దనున్న ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వలిగొండ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ముస్లిం సోదరులు హాజరై ఒకరికొకరు ఈదుల్ అదా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నమాజ్ వేడుకల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వలిగొండ ఎస్ఐ యుగేందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు కమిటీ ఉపాధ్యక్షులు,సలహాదారులు,నాయకులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాలే యాదయ్యకు రాష్ట్ర కేబినెట్‌లో చోటు కల్పించాలి: మొహమ్మద్ ఫయాజుద్దీన్

చేవెళ్ల, మే 28 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్యకు రాష్ట్ర కేబినెట్‌లో స్థానం కల్పించాలని మాజీ చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ఫయాజుద్దీన్ కోరారు. గురువారం ఆయన 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకత్వానికి మంత్రి పదవి దక్కితే చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందన్నారు. ప్రజల కష్టాలను తనవిగా భావిస్తూ సేవ చేస్తున్న యాదయ్యకు విశేష ప్రజాదరణ ఉందని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ రాష్ట్ర కేబినెట్‌లో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# మొక్కజొన్న కొనుగోలుతో రైతుకు మద్దతు ధర

### రుణాల వసూళ్లకు న్యాయపరమైన చర్యలు- సోసైటీ చైర్మన్ దుగ్గినేని



కారేపల్లి,మే 29( విజన్ ఆంధ్ర) కారేపల్లి సోసైటీ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పట్టుదలతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా రైతుకు మద్దతు ధర కల్పించటం జరిగిందని కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు.గురువారం కారేపల్లి సోసైటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోసైటీ ద్వారా మాధారంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా 803 రైతులకు సంబంధించి రూ.11.94 కోట్ల విలువైన 49758.50 క్వింటాళ్ళ మొక్కజొన్నను కొనుగోలు చేయటం జరిగిందన్నారు.దీని ద్వారా రైతులకు రూ.2.99 కోట్లు లాభం చేకూరిందన్నారు. మొక్కజొన్న కొనుగోలు సంబంధించి ప్రభుత్వం పైకం విడుదల చేసిందని,రైతు ఖాతాలో మదు రోజులలో రైతు ఖాతాలలో జమ కానున్నాయని తెలిపారు. సోసైటీ రుణ వసూళ్లపై ప్రత్యేక కార్యాచరణ చేసినట్లు తెలిపారు.రైతులు తప్పని సరిగా వడ్డీలు చెల్లించి రుణాలు రెన్యూవల్ చేసుకోవాలన్నారు.రుణాల రెన్యూవల్ చేసుకోవటం ద్వారా రుణమాఫీ,పావలా వడ్డీ రాయితీ పొందవచ్చున్నారు.బకాయిల వసూళ్లకు ఇప్పటికే న్యాయపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే బకాయిదారులకు నోటీసులు ఇవ్వటం జరిగిందన్నారు.రికవరీ సెక్షన్ ద్వారా రుణ వసూళ్లకు జప్తులు,తనఖా పెట్టిన భూములపై జెండాలు పెట్టి స్వాదీనంకు చర్యలు జరుగుతున్నాయన్నారు.రైతు సోదరులు సోసైటీని వినియోగించుకోవటం ద్వారా అర్థిక అభివృద్ధి చెందాలని కోరారు.ఈ సమావేశంలో కార్యదర్శి బిల్లు హనుమంతరావు,డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య,మర్సకట్ల రోషయ్య,కొత్తూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన ధాన్యం

### రైతుల కష్టాలు పట్టించుకోని పాలనపై బీఆర్ఎస్ నాయకుడు వీరారెడ్డి నరేందర్‌రెడ్డి ఆగ్రహం:

కుత్బుల్లాపూర్, మే 28 (విజన్ ఆంధ్ర); అకాల గాలివానలు, వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం, మొక్కజొన్న బస్తాలు తడిసి నష్టపోవడంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు వీరారెడ్డి నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతుల పట్ల ముందుచూపు లేకుండా వ్యవహరించిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగానే అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. సమయానికి ధాన్యం కొనుగోలు చేయకపోవడం, తగిన నిల్వ సదుపాయాలు కల్పించకపోవడం వల్ల లక్షలాది వడ్ల బస్తాలు, మొక్కజొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయని పేర్కొన్నారు. చేతికొచ్చిన పంట నీటిపాలవుతుండటంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతుల ఆక్రందనలు ప్రభుత్వానికి వినిపించడం లేదని, ఈ పరిస్థితులపై ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల జీవితాలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని వీరారెడ్డి నరేందర్‌రెడ్డి హెచ్చరించారు. రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# మండలం వచ్చింది.. కానీ వైద్య భద్రత ఇంకా రాలేదు

**- చౌటకూర్‌లో ఇరుకు గదిలోనే 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్'**

**- ఫ్యాన్లు లేవు.. తాగునీరు లేదు.. మరుగుదొడ్లు లేవు.. రోగులు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు**

**- కనీసం ప్రస్తుతం ఉన్న కేంద్రాన్నైనా అభివృద్ధి చేయండి" అంటూ ప్రజల ఆవేదన**

చౌటకూర్, మే 28 ( విజన్ ఆంధ్ర): –:కొత్త మండలాల ఏర్పాటుతో ప్రజలకు పరిపాలనతో పాటు వైద్య సేవలు కూడా చేరువ అవుతాయని ఆశించిన చౌటకూర్ మండల ప్రజలకు ఇప్పటికీ పూర్తి స్థాయి ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి రాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలం ఏర్పడి దాదాపు ఆరేళ్లు కావొస్తున్నప్పటికీ, మండల కేంద్రంలో కొనసాగుతున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఏఏఎం) కేంద్రం కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.కొత్త మండలాల ఏర్పాటులో భాగంగా ఈ ప్రాంతానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ) మంజూరై సుల్తాన్‌పూర్ గ్రామంలో భవన నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు సమాచారం. అయితే మండల కేంద్రంగా ఉన్న చౌటకూర్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న చిన్న ఆరోగ్య కేంద్రాన్ని మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం చౌటకూర్‌లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఒక చిన్న ఇరుకు గదిలోనే కొనసాగుతోంది. ఇక్కడ ఒక బీఎంఎస్ వైద్యుడు,



ఒక ఎంపీహెచ్‌ఎఫ్ఏ సిబ్బంది, నలుగురు ఆశా వర్కర్లు సేవలు అందిస్తున్నప్పటికీ, అవసరమైన కనీస సదుపాయాలు కూడా లేకపోవడం గమనార్హం. విద్యుత్ సదుపాయం సరిగా లేకపోవడం, ఫ్యాన్లు లేకపోవడం, తాగునీరు, మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ప్రజలు చెబుతున్నారు.వేసవి ఉక్కపోతలో విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని అంటున్నారు. రోగులు వేడిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతుండగా, వైద్య సిబ్బంది కూడా ఇరుకు గదిలోనే సేవలు అందించాల్సిన పరిస్థితి నెలకొంది. రోగులు విశ్రాంతి తీసుకునేందుకు ప్రత్యేక గది కూడా లేకపోవడం సమస్యను మరింత తీవ్రమం చేస్తోంది.

మండల కేంద్రానికి ప్రతిరోజూ పరిసర గ్రామాల నుంచి వందలాది మంది వివిధ అవసరాల కోసం వస్తుంటారు. అదే సమయంలో వైద్య సేవల కోసం కూడా ఈ కేంద్రాన్ని ఆశ్రయిస్తున్నారు. కానీ మండల కేంద్ర స్థాయికి తగిన విధంగా ఆరోగ్య సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం వల్ల సమయం, ఖర్చు రెండూ పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా చౌటకూర్‌లో కొనసాగుతున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్లు, పేషెంట్ విశ్రాంతి గది, సరిపడా వైద్య పరికరాలు, అదనపు సిబ్బంది వంటి సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.చౌటకూర్‌లో ఇరుకు గదిలోనే 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ఫ్యా న్లు లేవు.. తాగునీరు లేదు.. మరుగుదొడ్లు లేవు.. రోగులు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులుకనీసం ప్రస్తుతం ఉన్న కేంద్రాన్నైనా అభివృద్ధి చేయండి" అంటూ ప్రజల ఆవేద

# దమ్మపేటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

దమ్మపేట మే 28,( విజన్ ఆంధ్ర ) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలను దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం దమ్మపేట బాలాజీ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఎన్టీఆర్ ఆశయాలు, ప్రజలకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఎన్టీఆర్ నిలిచారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని కొనియాడారు. యువత ఎన్టీఆర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి వలీపాషా, నాయుడు వీరాస్వామి, బంధం శ్రీనివాసరావు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, బోగి సత్యం, చక్రపు ప్రసాదు, చిర్రి ధర్మారావు, దయాకర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# చింతల చొక్కయ్య, పులాల కనకయ్య జ్ఞాపకార్థం అంబలి పంపిణీ



బెల్లంపల్లి మే 28 విజన్ ఆంధ్ర : కీర్తిశేషులు చింతల చొక్కయ్య, పులాల కనకయ్య జ్ఞాపకార్థం 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత, కుటుంబ సభ్యుల సహకారంతో
తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ప్రాంతంలో ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమంలో చింతల లోకేష్, కంటెవాడ నాగేష్ కుమార్, కజ్జం రమేష్, రత్నం రాజన్న, గంట శ్రీనివాస్, భోగ శ్రీనివాస్, చింతల లోకేష్, గూడెపు మహేందర్ రెడ్డి, మాదరబోయిన రాజేందర్, నాగుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిన ప్రార్థన మందిరం

**- త్యాగం, దాతృత్వానికి ప్రతీకే బక్రీద్ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్**

షాద్ నగర్, విజన్ ఆంధ్రా మే 28: బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణంలోని ప్రార్థనా మందిరం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండి పోయింది.తెల్లవారుజాము నుంచే ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో చేరుకుని ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు.ప్రార్థనా ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోగా... ఎమ్మెల్యే ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీర్లపల్లి శంకర్ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బక్రీద్ పండుగ త్యాగం, దాతృత్వం, విశ్వాసం, మానవత్వానికి ప్రతీక అని అన్నారు. జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైనా దేవుడిపై నమ్మకంతో సన్మార్గంలో ముందుకు సాగాలనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ అందిస్తోందన్నారు.తమకు ఉన్నదాంట్లో కొంతైనా అవసరమైన వారికి పంచిపెట్టడం కన్నా గొప్ప దానం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ ప్రపంచానికి చాటిచెబుతోందని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం,అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.మతాలు వేరు అయినా మనుషుల హృదయాలు ఒక్కటేనని, ప్రేమ, శాంతి, సోదరభావంతో సమాజం ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.బక్రీద్ పండుగ మనిషికి త్యాగం, దాతృత్వం, విశ్వాసం, మానవత్వం వంటి గొప్ప విలువలను గుర్తు చేస్తుందని వీర్లపల్లి శంకర్ అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైనా దేవుడిపై విశ్వాసంతో, సన్మార్గంలో ముందుకు సాగాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ అందిస్తోందన్నారు. మనిషి జీవితాన్ని ఉన్నతంగా నిలబెట్టేది సంపద కాదని, మంచి మనసు, సహాయం చేసే గుణమే నిజమైన గొప్పతనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మాజీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్,చెంది తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, కౌన్సిలర్ మురళీ మోహన్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, దిలీప్,రాజు నాయక్, ముబారక్ అలీ ఖాన్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్ శ్రీశైలం గౌడ్, కరుణాకర్, చందు నాయక్, తుపాకుల శేఖర్, సీతారాం, బాల గంధర్ తిలక్, బీరప్ప, శ్రీనివాస్ , శంకర్,యాదగిరి యాదవ్, రవితేజ, జయప్రకాష్ , సుదర్శన్, గంగమోని సత్తయ్య జగదీష్, మంగ మధు, మంగ అశోక్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:

## చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి

చేవెళ్ల, మే 28 (విజన్ ఆంధ్ర): ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈనెల 31న నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి సూచించారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు (పామెన) సమీపంలోని సంస్కృతి స్కూల్‌లో నిర్వహించనున్న వైద్య శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... కిమ్స్ ఫౌండేషన్, టీమ్ కమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత జీర్ణవ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్లినిక్ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో అల్ట్రాసౌండ్ అబ్డోమెన్, యూజీఐ ఎండోస్కోపీ, రక్త పరీక్షలు, ఫైబ్రో స్కాన్, హెచ్‌పైలోరీ, సీరం క్రియాటినిన్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో నిపుణుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం ప్రత్యేకత అని పేర్కొన్నారు. మున్సిపల్ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అత్తెల్లి శశిపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు దావల్గారి గోపాల్ రెడ్డి, మంగళి కళ్యాణియాదగిరి, నాయకులు ఎర్ర గోపాల్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

## - బస్టాండ్ ఆవరణలో అన్నదానం...

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్

షాద్ నగర్ విజన్ ఆంధ్రా, మే 28:-- రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి, సినీ దిగ్గజం నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం షాద్‌నగర్ బస్టాండ్ ఆవరణలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1100 మంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమ్మ సేవా సమితి షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు మాట్లాడుతూ.. తెలుగు జాతికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో అన్నగారిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ ఓ యుగ పురుషుడని కొనియాడారు. రాజకీయాల్లోనూ, సినీ రంగంలోనూ చెరగని ముద్ర వేసిన మహానేతగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆలోచనలు ఎప్పటికీ సజీవంగానే ఉంటాయని అన్నారు. ఎన్టీఆర్‌కు గౌరవప్రదమైన భారతరత్న పురస్కారం ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.అలాగే తెలంగాణ ప్రభుత్వం అమీర్‌పేట్ మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం శుభపరిణామమని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కమ్మ సేవా సమితి తరఫున ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు బండారుపల్లి నాగేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాస్‌రావు, పాతూరి సత్యనారాయణ, పినపాక ప్రభాకర్, గుదే వసంతరావు, వట్టికొండ ఎర్రయ్య, మక్కపాటి మల్లేశ్వరరావు, ఆలపాటి పూర్ణ, కొడాలి సురేష్, కిలారు సాంబయ్య, జొన్నలగడ్డ శ్రీనివాస్, యడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గా గోపగోని శ్రీధర్ గౌడ్

## - సర్పంచులందరూ చైతన్యవంతులై గ్రామాలను అభివృద్ధి పరచాలి రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి

జనగామ ప్రతినిధి మే 28 ( విజన్ ఆంధ్ర) తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం, తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ లో జరిగిన రాష్ట్ర సర్వసభ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికల కొరకు జనగామ జిల్లా నుండి నర్మెట గ్రామ సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, ను తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు, చింపుల సత్యనారాయణ రెడ్డి, జనగామ జిల్లా సర్పంచుల సంఘం కన్వీనర్ గా ఏకగ్రీవంగా నియమించడం జరిగినది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆమోదంతో సర్పంచులుగా ఎన్నికైన గ్రామ సర్పంచులు అందరూ చైతన్యవంతులై గ్రామాలను అభివృద్ధి పరచాలని అన్నారు, కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల సంఘం జనగామ జిల్లా కన్వీనర్ గోపగోని శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత మంచి గౌరవమైన బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియపరుస్తూ తనతో ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన అన్ని జిల్లాల కన్వీనర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ సర్పంచులమందరం సమన్వయంగా పనిచేస్తూ పార్టీలకు అతీతంగా ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి చట్టబద్ధంగా న్యాయబద్ధంగా మనకు రావలసిన నిధులను పథకాలను ప్రజలకు చేరవేస్తూ మన గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గంతో పాటు జనగామ జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

